**విలేకరులు కావలెను**

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో తొవ్వ దినపత్రిక లో పనిచేయుటకు ఉత్సాహవంతులైన

జిల్లా బ్యూరో చీఫ్‌లు | జిల్లా స్టాఫ్ రిపోర్టర్‌లు

నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు | మండల రిపోర్టర్‌లు

సంప్రదించవలసిన ఫోన్ నెంబరు :
8328649322, 9398236146.



# తొవ్వ

సామాన్యుని ఆవేదనకు అక్షర రూపమే నా తొవ్వకు స్ఫూర్తి


## నేడు 103 అమృత్ భారత్ రైల్వే స్టేషన్ల ప్రారంభం

**వర్చువల్‌గా ప్రారంభించనున్న ప్రధాని మోదీ**

**న్యూఢిల్లీ/బేగంపేట, మే 21:** అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలు, అత్యాధునిక సదుపాయాలతో వివిధ రాష్ట్రాల్లో అభివృద్ధి చేసిన 103 అమృత్ భారత్ రైల్వే స్టేషన్లను ప్రధాని మోదీ నేడు వర్చువల్‌గా ప్రారంభించనున్నారు. తెలంగాణలోని బేగంపేట, కరీంనగర్, వరంగల్, ఆంధ్రప్రదేశ్‌లోని సూళ్లూరుపేట రైల్వే స్టేషన్లు ఈ జాబితాలో ఉన్నాయి. బేగంపేట రైల్వే స్టేషన్ ప్రారంభోత్సవంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పాల్గొననున్నారు. ఈ స్టేషన్ పూర్తిగా మహిళా ఉద్యోగులతో నడవనుండటం విశేషం. ఆయా ప్రాంతాల సంస్కృతీ సంప్రదాయాలను ప్రతిబింబించేలా ఈ రైల్వే స్టేషన్ల ముఖ ద్వారాలు, ప్రధాన భవనాల నిర్మాణం చేపట్టారు. ఫుట్ ఓవర్ బ్రిడ్జిలు, లిఫ్ట్‌లు, ఎస్కలేటర్లు, వెయిటింగ్ హాళ్లు, టికెట్ బుకింగ్ కౌంటర్లు, టాయిలెట్లను పునర్నిర్మించారు. సైన్ బోర్డులు బోర్డులు ఏర్పాటు చేశారు.


సంపుటి : 1 | సంచిక : 290 | గురువారం 22-05-2025 | ఎడిటర్ : ముఖేష్ వీరంటి | పేజీలు: 2 | వెల : 5 రూ/.


# చత్తీస్ ఘడ్ అడవుల్లో భారీ ఎన్ కౌంటర్

## 28మంది మావోయిస్టులు మృతి

**- మృతుల్లో ప్రధాన కార్యదర్శి నంబాల కేశవరావు అలియాస్ బసవరాజ్?**

**- హెూరాహెూరీగా కొనసాగిన ఎదురుకాల్పులు - మరణాల సంఖ్య పెరిగే అవకాశం ఓ జవాన్ సైతం మృతి**

**తొవ్వ డెస్క్, మే 30 :** మావోయిస్టులకు మరో భారీ ఎదురుదెబ్బ తగిలింది. ఇవాళ ఉదయం ఛత్తీస్గఢ్ లో జరిగిన భారీ ఎన్ కౌంటర్లో 28 మంది మావోయిస్టులు మృతిచెందగా మరికొంతమం దికి గాయాలైనట్లు తెలుస్తోంది. ఈ ఘటనలో ఓ జవాన్ సైతం మరణించినట్టు సమాచారం. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశాలు ఉన్నాయి. కాల్పుల్లో మావోయిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి, మిలిటరీ కమిషన్ చీఫ్ నంబాల కేశవరావు అలియాస్ బసవరాజ్ అలియాస్ గంగన్న మృతి చెందినట్లు తెలుస్తోంది. నారాయణపూర్ జిల్లా మాడ్ ప్రాంతంలో మావోయిస్టు పార్టీ ముఖ్యనేతలతో నంబాల కేశవరావు సమావేశం అయ్యారన్న పక్కా సమా చారంతో నారాయణపూర్, దంతెవాడ, బీజాపూర్, కొండగావ్ జిల్లాలకు చెందిన డిస్ట్రిక్ట్ రిజర్వ్ గార్డ్ బలగాలు భారీ ఎత్తున కూంబింగ్ చేపట్టాయి. ఈ క్రమంలో భద్రతా బలగాలకు మావోయిస్టులకు మధ్య భీకర ఎదురుకాల్పులు జరిగాయి. ఈ విషయాన్ని నారాయణపూర్ ఎస్పీ ప్రభాత్ కుమార్ ధ్రువీకరించారు. ప్రస్తుతం కాల్పులు కొనసాగుతు న్నాయి. భారీగా ఆయుధాలు లభించినట్లు తెలుస్తోంది. ఇటీవల కర్రిగుట్టల్లో ఇటీవల జరిగిన ఎదురుకాల్పుల్లో 15మంది మావోయిస్టులు మృతిచెందిన సంగతి తెలిసిందే.

**పార్టీ చీఫ్ నంబాళ్ళే...**

**'బలిమెల' ఘటనలో నంబాలదే కీలక పాత్ర..**

పీపుల్స్ వార్ పార్టీ వ్యవస్థాపకుల్లో ఒకరైన నంబాల కేశవరావు ఆంధ్రప్రదేశ్లోని శ్రీకాకుళం జిల్లా జియన్న పేట గ్రామంలో జన్మించారు. వరంగల్ ఆర్ ఈసీలో బీటెక్ పూర్తి చేశారు. ఎంటెక్ చదువుతున్న సమయంలో ఆయన పీపుల్స్ వార్ సిద్ధాంతాల పట్ల ఆకర్షితుడయ్యారు. 1970 నుంచి మావోయిస్టు కార్యకలాపాల్లో చురుకుగా పాల్గొన్న ఆయన.. 2018లో గణపతి రాజీనామాతో మావోయిస్టు పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టారు. మావోయిస్టు సెంట్రల్ మిలటరీ ఆపరేషన్ చీఫ్ గానూ వ్యవహరిస్తున్నారు. గెరిల్లా యుద్ధ వ్యూహ రచన, ఐఈడీల వినియోగంలో దిట్టగా ఆయనకు పేరుంది. 2010లో ఒడిశాలో 76మంది సీఆర్పీఎఫ్ జవాన్లు మృతి చెందిన 'బలిమెల



ఘటన'కు నంబాలే సూత్రధారి. ఆయనపై రూ. కోటిన్నర రివార్డు ఉన్నట్టు తెలుస్తోంది



# ట్రంప్ ఒత్తిడికి లొంగిన కేంద్రం

**తప్పు కప్పిపుచ్చుకునేందుకే రాహుల్‌పై విమర్శలు..**

**దేశానికి వన్నె తెచ్చిన నేత రాజీవ్‌గాంధీ**

**రాజీవ్ వర్ధంతి కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి**



**హైదరాబాద్, మే 21:** పాకిస్థాన్‌తో యుద్ధం విషయంలో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఒత్తిడికి ప్రధాని మోదీ సర్కారు లొంగిపోయిందని సీఎం రేవంత్‌రెడ్డి ఆరోపించారు. పాకిస్థాన్ కాలు దువ్వితే శాశ్వత గుణపాఠం చెప్పాలంటూ కాంగ్రెస్ పార్టీ సహా అందరూ అండగా నిలబడ్డా.. వెనకడుగు వేసిన దుస్థితి మోదీ సర్కారుదని అన్నారు. కానీ, 1971లో పాక్‌తో యుద్ధం జరిగినప్పుడు.. అమెరికా అధ్యక్షుడు మధ్యవర్తిత్వం వహిస్తానన్నా నాటి ప్రధాని ఇందిరాగాంధీ తిరస్కరించారని తెలిపారు. "మాపై పెత్తనం చెలాయించాలనుకుంటే మా దేశం సహించబోదని, ఎవరి మధ్యవర్తిత్వమూ మాకు అవసరం లేదని మా దేశాన్ని మేమే రక్షించుకోగలమని విస్పష్టంగా చెప్పిన ఘనత ఇందిరాగాంధీది" అని రేవంత్ అన్నారు. బుధవారం మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ వర్ధంతి సందర్భంగా సచివాలయం ఎదురుగా ఉన్న ఆయన విగ్రహానికి సీఎం రేవంత్‌రెడ్డి.. టీపీసీసీ చీఫ్ మహేశ్‌గౌడ్, మంత్రి జూపల్లి కృష్ణారావు, కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, నేతలతో కలిసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా రేవంత్ మాట్లాడుతూ.. భారతదేశంపై పెత్తనం చెలాయించాలని 1971లో పాకిస్థాన్ యుద్ధం చేస్తే.. ఆ దేశాన్నే చీల్చి.. ఆ దేశ ప్రభుత్వ పెద్దలకు గుణపాఠం చెప్పిన ఘనత ఉక్కు మహిళ ఇందిరాగాంధీది అని కొనియాడారు. ఉగ్రవాదం ముసుగులో దేశ పౌరులపై దాడులను నిర్మూలించడంలో ఇందిరాగాంధీయే మనకు ఆదర్శమన్నారు. పహల్గాం ఘటన తర్వాత మోదీ సర్కారుకు ఖర్గే, రాహుల్‌సహా కాంగ్రెస్ శ్రేణులూ అండగా నిలబడ్డాయని తెలిపారు. అయినా దానిని సద్వినియోగం చేసుకోకుండా దురదృష్టవశాత్తూ కేంద్రం వెనుకడుగు వేసిందన్నారు. పాకిస్థాన్‌తో యుద్ధాన్ని ఆపకుంటే ఆర్థిక ప్రయోజనాలను దెబ్బతీస్తానని తాను బెదిరిస్తే.. భారత ప్రభుత్వం తన ఒత్తిడికి లొంగిందంటూ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించే పరిస్థితి వచ్చిందని రేవంత్ అన్నారు.

# రాహుల్ సోనియాకు 142 కోట్ల లబ్ధి

**నేషనల్ హెరాల్డ్ మనీ లాండరింగ్‌లో వారికి అనుచిత ప్రయోజనం**

**ప్రజల విరాళాలను ప్రైవేటు ఆస్తిగా మార్చేందుకే 'యంగ్ ఇండియా'**

**అది మోసపూరిత సంస్థ .. ఢిల్లీ కోర్టులో ఈడీ**



న్యూఢిల్లీ, మే 21: నేషనల్ హెరాల్డ్ పత్రికకు సంబంధించిన మనీలాండరింగ్ వ్యవహారంలో కాంగ్రెస్ అగ్ర నేతలు సోనియాగాంధీ, రాహుల్‌గాంధీ రూ.142 కోట్ల అనుచిత ప్రయోజనం పొందారని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) తెలిపింది. కాంగ్రెసకు పార్టీకి ప్రజలిచ్చిన విరాళాలను ప్రైవేటు ఆస్తులుగా మలచుకునేందుకే 'యంగ్ ఇండియా' కంపెనీని ఏర్పాటు చేశారని.. నిజానికి అదో మోసపూరిత కంపెనీ అని పేర్కొంది. బుధవారం ఢిల్లీ రౌజ్ అవెన్యూ కోర్టు ప్రత్యేక జడ్జి విశాల్ గోగ్నే ఎదుట ఈడీ తరఫున అదనపు సొలిసిటర్ జనరల్ ఎస్‌వీ రాజు వాదనలు వినిపించారు. నేషనల్ హెరాల్డ్ పత్రికను ప్రచురించే అసోసియేటెడ్ జర్నల్స్ లిమిటెడ్ (ఏజేఎల్), దానికున్న రూ.2 వేల కోట్ల ఆస్తులపై నియంత్రణ కోసం 2010లో యంగ్ ఇండియన్ కంపెనీని ఏర్పాటు చేశారని తెలిపారు. 2023 నవంబరులో దాని ఆస్తులు జప్తు చేశామని.. అప్పటివరకు.. అంటే 13 ఏళ్లపాటు ఆయా ఆస్తులను అనుభవించారని.. అద్దెల కింద రూ.142 కోట్ల ఆదాయం అక్రమంగా పొందారని పేర్కొన్నారు. కేసు డాక్యుమెంట్లు 5 వేల పేజీలు ఉన్నాయని.. తమ స్పందన తెలియజేసేందుకు సమయమివ్వాలని రాహుల్, సోనియా తరఫు సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీ కోరారు. దీంతో కోర్టు విచారణను జూలైకి వాయిదావేసింది. జూలై 2 నుంచి 8 వరకు రోజువారీ విచారణ జరుపుతామని వెల్లడించింది. నేషనల్ హెరాల్డ్/ఏజేఎల్ ఆస్తులకు సంబంధించి బీజేపీ సీనియర్ నేత సుబ్రమణ్యంస్వామి ప్రైవేటు ఫిర్యాదు చేశారు. ఢిల్లీ కోర్టు 2014లో దానిని పరిగణనలోకి తీసుకుంది. దాని ఆధారంగా 2021లో ఈడీ కేసు నమోదుచేసింది. సోనియా, రాహుల్, శామ్ పిట్రోడా, సుమన్ దూబే, యంగ్ ఇండియన్, ఇంకో రెండు అనుబంధ సంస్థలను నిందితులుగా చేర్చింది. గత నెల 9న చార్జిషీటు కూడా దాఖలు చేసింది. ఏజేఎల్ స్వాధీనంలో కాంగ్రెస్ అధ్యక్షురాలిగా తన పదవిని సోనియాదుర్వినియోగం చేశారని ఈడీ వర్గాలు తెలిపాయి. 'యంగ్ ఇండియన్, ఏజేఎల్ పరిపాలన, ఆర్థిక వ్యవహారాల అధికారాన్ని మోతీలాల్ వోరాకు అప్పగించామని.. అన్నీ ఆయనే చూసుకున్నారని సోనియా, రాహుల్ విచారణలో చెప్పారు. సోనియా అధికార దుర్వినియోగానికి పాల్పడగా.. రాహుల్ ఏజేఎల్ వాటాదారులను, ఏఐసీసీ దాతలను మోసగించారు. రూ.988 కోట్ల అక్రమంలోఆయన క్రియాశీల పాత్ర పోషించారు' అని వెల్లడించాయి.

# మరో 4 రోజులు వానలు

## నేడు 8 జిల్లాలకు ఎల్లో అలర్ట్

**- అరేబియా సముద్రంలో అల్పపీడనం - వాయుగుండంగా మారే అవకాశం**

**- హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడి**

**- వర్షాలపై ప్రభుత్వ యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలి: సీఎం రేవంత్**

**హైదరాబాద్, మే 21:** రాష్ట్రవ్యాప్తంగా విస్తారంగా వానలు పడుతున్నాయి. బుధవారం పలుచోట్ల ఉరుములు, పిడుగులతో కూడిన భారీ వర్షాలు నమోదయ్యాయి. కొన్ని పట్టణాల్లో కాలనీలు నీట మునిగాయి. రోడ్లు జలమయం అయ్యాయి. విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడింది. భారీ వర్షాలతో రాష్ట్రవ్యాప్తంగా కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యం తడిసిపోయింది. ఈదురుగాలుల ధాటికి చెట్లు కూలిపడ్డాయి. ఇళ్ల పైకప్పులు లేచిపోయాయి. మరోవైపు అరేబియా సముద్రంలో గురువారం అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని, అది ఉత్తర దిక్కులో కదులుతూ క్రమేపీ బలపడి వాయుగుండంగా మారుతుందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఈ ప్రభావంతో మరో నాలుగు రోజుల పాటు రాష్ట్రవ్యాప్తంగా వానలు పడతాయని వెల్లడించింది. గురువారం కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం జిల్లాల్లో అక్కడక్కడా భారీ వర్షాలు కురుస్తాయని పేర్కొంది. ఈ జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. గంటకు 40-50 కి.మీ.వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని తెలిపింది. మిగతా అన్ని జిల్లాల్లోనూ తేలికపాటి నుంచి మోస్తరు వానలు పడతాయని వెల్లడించింది. మంగళవారం ఉదయం నుంచి బుధవారం ఉదయం వరకు రాష్ట్రంలోని 612 మండలాలకుగాను 306 మండలాల్లో వర్షం కురిసినట్టు వాతావరణ కేంద్రం తెలిపింది. కామారెడ్డి జిల్లా సదాశివనగర్‌లో 8.6, నిజామాబాద్ జిల్లా ధర్పల్లిలో 7.6, కామారెడ్డి జిల్లా రామారెడ్డిలో 7.2, బాన్సువాడలో 6 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది. మరోవైపు బుధవారం కొన్ని ప్రాంతాల్లో ఎండ తీవ్రత కనిపించింది. నల్గొండ జిల్లా దేవరకొండలో అత్యధికంగా 43.6, నిర్మల్ జిల్లా పెంబిలో 41.1, ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్



టీలో 40.9 డిగ్రీల గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. వాతావరణం అనుకూలంగా ఉండటంతో.. నైరుతి రుతుపవనాలు వేగంగా పురోగమిస్తున్నాయని వాతావరణ శాఖ వెల్లడించింది. ఉమ్మడి నల్లగొండ జిల్లావ్యాప్తంగా బుధవారం ఉరుములు, మెరుపులతో భారీ వర్షం కురిసింది. అనుముల మండలంలో కొనుగోలు కేంద్రాల్లోని ధాన్యం తడిసిపోయింది. నార్కట్‌పల్లిలో గాలివాన ధాటికి ట్రాన్స్‌ఫార్మర్ దిమ్మె కూలిపడి విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. కోదాడ, హుజూర్‌నగర్‌లోని పలు ఇళ్లలో విద్యుత్ పరికరాలు కాలిపోయాయి. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో బుధవారం ఉదయం భారీ వర్షం కురిసింది. లోతట్టు కాలనీలు, రహదారులు జలమయం అయ్యాయి. ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాసరెడ్డి ఆ కాలనీలను సందర్శించారు. ములుగు జిల్లాలోని తాడ్వాయి, ఏటూరు నాగారం, వెంకటాపురం మండలాల్లో భారీ వర్షం పడింది. గాలి దుమారానికి మేడారం- తాడ్వాయి రోడ్డులో చెట్టు విరిగిపడింది. సంగారెడ్డి జిల్లా ఝరాసంగం మండలంలో భారీ వర్షంతో ప్యాలవరం వాగు పొంగిపొర్లింది. నారాయణఖేడ్ మండలంలో ఈదురుగాలి దాటికి పలు ఇళ్ల పైకప్పులు లేచిపోయాయి. ఆసిఫాబాద్ జిల్లా చింతలమానేపల్లి మండలంలోని పలు ఇళ్ల పైకప్పులు కూలిపడ్డాయి. నిజామాబాద్ జిల్లా నవీపేట, మోపాల్ మండలాల్లో చెట్లు విరిగిపడ్డాయి. రంగారెడ్డి జిల్లా షాబాద్ మండలంలో బొబ్బిలి వాగు ఉప్పొంగింది.

# కీలక దశకు మిస్‌వరల్డ్ పోటీలు

**టాప్ 24ను ప్రకటించిన నిర్వాహకులు.. జాబితాలో మిస్ ఇండియా నందినీ గుప్తా**

**రేపు ఖరారు కానున్న టాప్-10 జాబితా.. అందరి దృష్టి నందిని పైనే**

**హైదరాబాద్, మే 21:** తెలంగాణ ఆతిథ్యమిస్తున్న మిస్ వరల్డ్-2025 పోటీలు రసవత్తరంగా మారుతున్నాయి. పోటీలో పాల్గొంటున్న మొత్తం 108 దేశాల సుందరీమణుల నుంచి టాప్-24 జాబితాను మిస్‌వరల్డ్ నిర్వాహక సంస్థ బుధవారం ప్రకటించింది. ఇందులో భారత్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్న నందినీ గుప్తా సహా.. నాలుగు ఖండాల నుంచి 24 మంది అందగత్తెలు ఉన్నారు. వీరిలో యూరప్‌లోని పోలండ్, మాల్టా, ఇటలీ, ఎస్తోనియా, జర్మనీ, నెదర్లాండ్స్, వేల్స్, చెక్ రిపబ్లిక్, ఐర్లాండ్ దేశాలకు చెందిన 9 మంది ఉన్నారు. ఇక అమెరికా-కరేబియన్ ఖండం నుంచి అమెరికా, బ్రెజిల్, జమైకా, అర్జెంటీనా, కేమెన్ ఐలాండ్స్, ట్రినిడాడ్ అండ్ టొబాగోకు చెందిన ఆరుగురు ఎంపికయ్యారు.

కాగా, ఆసియా-ఓసియానా ఖండం నుంచి భారత్, శ్రీలంక, ఆస్ట్రేలియా, ఇండోనేసియా, ఫిలిప్పీన్స్ దేశాలకు చెందినవారు. ఆఫ్రికా నుంచి నైజీరియా, ఇథియోపియా, కామెరూన్, కెన్యా దేశాల సుందరీమణులు ఉన్నారు. కాగా మిస్‌వరల్డ్ పోటీదారులు 'బ్యూటీ విత్ పర్పస్' పేరుతో తమ సేవా కార్యక్రమాలను వివరించే 'హెడ్ 2 హెడ్' పోటీలు మంగళవారం ప్రారంభమై.. బుధవారం ముగిశాయి. రెండు రోజుల్లో మొత్తం 108 మంది ఈ పోటీలో పాల్గొన్న అనంతరం టాప్-24 జాబితాను ప్రకటించారు. ఈ నెల 10న ప్రారంభమైనప్పటి నుంచి బుధవారం వరకు వివిధ దశల్లో పోటీలు నిర్వహించినట్లు మిస్ వరల్డ్ నిర్వాహకులు తెలిపారు.



## రాజీవ్ గాంధీకి ఘన నివాళి అర్పించిన కాంగ్రెస్ నాయకులు



**తొవ్వ,గార్ల మే 21**

భారత మాజీ ప్రధాని భారతరత్న స్వర్గీయ రాజీవ్ గాంధీ వర్ధంతిని గార్ల మండల కేంద్రంలోని స్థానిక సీతంపేట రోడ్ లో గల రాజీవ్ గాంధీ విగ్రహానికి తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సభ్యులు, పిసిసి డెలిగేట్ శ్రీ ఎడ్ల శ్రీరామ్ యాదవ్ పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచ దేశాలలో భారతదేశాన్ని అగ్ర గ్రాముల నిలుపుటకు ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ రంగాన్ని దేశంలో తీసుకొచ్చి అనేక సంస్కరణలు చేసిన గొప్ప నాయకులు రాజీవ్ గాంధి అని,అట్టడుగు వర్గాల ప్రజలకు నిరుద్యోగ యువతకు మార్గదర్శకంగా ఎన్నో సంస్కరణలు చేపట్టిన గొప్ప ప్రగతి మార్గదర్శకుడు శ్రీ రాజీవ్ గాంధీని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎడ్ల అప్పయ్య, మండల కాంగ్రెస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు తాళ్లపల్లి కృష్ణ గౌడ్ , మాజీ ఎంపీపీ శ్రీ మాలోత్ వెంకట్ లాల్, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు దీకొండ రాము, జవ్వాది శ్రీనివాసరావు, గార్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పళ్ళ నరసయ్య, ఎర్రగడ్డ శ్రీనివాస్ ,వస్య నాయక్, గూగులోత్ శ్రీనివాస్ యూత్ కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు శైక్ యాకూబ్ పాషా, పిల్లల మర్రి వీరాస్వామి,చింటూ గౌడ్, పిచ్చయ్య తదితరులు నివాళులు అర్పించారు.

## ఉపాధికి కేంద్ర బడ్జెట్లో రెండున్నర లక్షల కోట్ల రూపాయలు కేటాయించాలి

**తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు జి నాగయ్య**



**తొవ్వ,గార్ల మే 21**

జాతీయ గ్రామీణ ఉపాధి చట్టాన్ని కేంద్ర బడ్జెట్లో రెండున్నర లక్షల కోట్ల రూపాయలు కేటాయించి పటిష్టంగా అమలు చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు జి నాగయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గార్ల మండల కేంద్రంలో బుధవారం నాడు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మహబూబాబాద్ జిల్లా ఆఫీస్ బేరర్స్ మండల బాధ్యత సమావేశం సంఘం జిల్లా అధ్యక్షులు మండ రాజన్న అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు జి నాగయ్య మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి ఉపాధి చట్టానికి కేటాయింపులు స్తంభించిపోయాయి సబ్సిడీలకు కోతలు విధించారు అందరికీ అందరికీ ఆహార భద్రత గ్రామీణ కుటుంబాలకు ఆహార నిత్యవసర నిత్యవసరాలు అందించడానికి ప్రజా పంపిణీ వ్యవస్థ బలోపేతం చేయాలి పంపిణీ వ్యక్తికి 10 కిలోలు పెంచాలని నాణ్యమైన ఆహార పదార్థాలు అందించాలని అరులైన వాళ్లందరికీ రేషన్ కార్డులు అందించాలని డిమాండ్ చేశారు. ఉపాధిలో నెల 15 రోజుల నుండి పనిచేసిన కూలీలకు వేతనాలు ఇవ్వకుండా ఉపాధి కూలీలను ఇబ్బందుల గురి చేస్తున్నారని వెంటనే వేతనాలు చెల్లించాలని, కొత్తగా జాబ్ కార్డులు ఇచ్చి పని కల్పించాలని ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద ఎంపికైన లబ్ధిదారులకు అకౌంట్లో డబ్బులు జమ చేయాలని పని ప్రదేశాలలో కనీస సౌకర్యాలు కల్పించి ప్లే సిప్పు ఇచ్చి వారం వారం డబ్బులు చెల్లించాలని డిమాండ్ చేశారు సంఘం జిల్లా కార్యదర్శి అల్వాల వీరయ్య మాట్లాడుతూ జిల్లాలో ఉపాధి పని ప్రదేశాలలో కనీస సౌకర్యాలు మంచినీరు టెంటు ప్రాథమిక కిట్టు పని పరికరాలు అందించాలని, ఉపాధి కూలీల సమస్యల పరిష్కారానికై మే 30న జిల్లా కలెక్టరేట్ ముందు పెద్ద ఎత్తున ధర్నా చేపట్టినట్లు జిల్లా నలుమూల నుండి పెద్ద సంఖ్యలో ఉపాధి కూలీల హాజరుకావాలని కోరారు. ఈ సమావేశంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎండి యాకూబ్, గోడిశాల వెంకన్న, జిల్లా సహాయ కార్యదర్శి వంగూరు వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు లింగోజ్ బ్రహ్మచారి, సైదులు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా తిరంగా ర్యాలీ

**బయ్యారం,తోవ్వ, మే 21.**

కాశ్మీర్‌లోని పెహల్గావ్‌లో భారతీయులపై ముష్కరులు జరిపిన దాడికి ప్రతీకారంగా త్రివిధ దళాలు పాకిస్థాన్‌పై చేసిన దాడులకు మద్ధతుగా ప్రజలు భారీ ర్యాలీ నిర్వహించారు. వివిధ రాజకీయ, ప్రజా, కుల, విద్యార్థి సంఘాల నాయకులు పాల్గొన్నారు. వర్తక, వ్యాపార రంగాల వారు షాపులను బంద్ చేసి మరీ తిరంగా ర్యాలీలో పాల్గొన్నారు.జిల్లా అధ్యక్షులు బై రెడ్డి ప్రభాకర్ రెడ్డి హాజరై మాట్లాడుతూ దేశంపైకి ఎవరు దాడి చేసేందుకు ప్రయత్నించినా భారతీయులందరూ ఒక్కటై ముక్తకంఠంతో సైనికులకు మద్ధతిస్తామని పేర్కొన్నారు.పాక్ ద్వంద్వ నీతిని అవలంభిస్తోందని, ఎవరు ఎన్ని కుట్రలు పన్నినా భారతీయులందరూ ఒక్కటేనని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా జాతీయ జెండాలు, భారీ పతాకాన్ని ప్రదర్శిస్తూ ర్యాలీ నిర్వహించారు.భారత్ మాతాకీ జై, వందేమాతరం నినాదాలు చేస్తూ, పాటలు పాడుతూ సైనికుల సేవలను కొనియాడారు.ఈ ర్యాలీలో మండల అధ్యక్షులు నాయిని శ్రీనివాస్, తుమ్మల శ్రీనివాస్ రావు, ఊకె రామ్మూర్తి, క్రాంతి కుమార్,కురియాల చంద్రయ్య,చారి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఆధునిక భారత స్వాప్నికుడు రాజీవ్ గాంధీ

**కాంగ్రెస్ పార్టీ రాష్ట్రనాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి**

**ఆరుట్లలో ఘనంగా రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుక**



**తొవ్వ ప్రతినిధి మంచాల. మే 21**

అతిపిన్న వయసులో ప్రధాన మంత్రి అదిష్టించి రాజీవ్ గాంధీ దేశం భవిష్యత్తుకు సాంకేతికతను జోడించిన ఆధునిక భారత స్వాప్నికుడని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు బుధవారం రోజున రాజీవ్ గాంధీ సందర్భంగా ఆరుట్ల గ్రామ శాఖ అధ్యక్ష కార్యదర్శులు రావుల భాషయ్య దాసరమోని రమేష్ ల ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు ఈ కార్యక్రమంలో మంచాల సహకార సంఘం చైర్మన్ వెదిరే హన్మంత్ రెడ్డి ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ డైరెక్టర్ సాతిరి ఎల్లేష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బైరిక రమాకాంత్ రెడ్డి పల్లాటి జయానంద్ ఎండి వాజీద్ గుడ్డిమల్లచంద్రయ్య మార సురేష్ కందకట్ల జైపాల్ రెడ్డి బూరుగు ఐలేష్ బుట్టి కృష్ణ తలారి కృష్ణ మార లక్ష్మణ్ యువజన కాంగ్రెస్ ఇబ్రహీంపట్నం నియోజకవర్గం అధ్యక్షులు వెదిరే సికిందర్ రెడ్డి కసరమోని రాజేష్ యాదవ్ యూత్ కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు దాసరమోని అశోక్ ఆర్ల శ్రీకాంత్ భాస్కర్ రైనా పాండాల శ్రీనివాస్ రావుల నాగరాజు కావలి దర్శన్ జనార్దన్ శ్రీను అమంచ కృష్ణ జంగయ్య బీరుమల్లేష్ దశరథ తదితరులు పాల్గొన్నారు

## మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి

**ఎమ్మెల్యే కోరం కనకయ్య ఘన నివాళి**

**బయ్యారం,తోవ్వ,మే 21.**



మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి పురస్కరించుకొని బయ్యారం మండలం కొత్తపేట-గంధంపల్లి పంచాయతీలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య ప్రవీణ్ నాయక్ ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య హాజరై రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలతో ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భారత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ బడుగు బలహీన వర్గాల కొరకు ఎన్నో సంస్కరణలు చేపట్టిన గొప్ప నేతని,ప్రజల కోసం తన ప్రాణాలను వదిలిన గొప్ప నాయకుడని,రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేసేంత వరకు పార్టీ కోసం ప్రతి ఒక్క కార్యకర్త కష్టపడాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మూల మధుకర్ రెడ్డి,కారుబోతుల రామ్మూర్తి, కడియాల వెంకటరామయ్య,బొమ్మ కంటి రాంబాబు,చల్ల సురేష్,అన్నపూర్ణ,పాతూరు శీను,అశోక్ రెడ్డి, సీతారాంరెడ,సపోర్ట్ రాందాస్, సతీష్,శివ,యాకూబ్,చారి, రామయ్య, మోహన్ జీ, రాము నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యమైన విద్య కోసం ఉపాధ్యాయులకు శిక్షణ



**తొవ్వ,కేసముద్రం, మే 21:**

విద్యలో నాణ్యత పెంచి అన్ని సబ్జెక్టుల్లో విద్యార్థులకు సామర్థ్యాలు పెంపొందించేందుకు ఉపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమం జరుగుతున్నట్లు శిక్షణ కేంద్రం ఇన్చార్జులు కేసముద్రం ఎంఈఓ కాలేరు యాదగిరి, ఇనుగుర్తి ఎంఈఓ జంగా రూపా రాణి అన్నారు. ఎఫ్ఎల్ఎన్ ఐదు రోజుల శిక్షణ లో భాగంగా బుధవారం రెండో రోజు ఎఫ్ఎల్ఎన్ శిక్షణలో వారు మాట్లాడారు. ఇందులో భాగంగా డిఆర్పి కందగట్ల రాకేష్ మాట్లాడుతూ శిక్షణా కార్యక్రమం పై పూర్తి అవగాహన కల్పించారు. తెలుగు ఎంఆర్పిలు గనె యాదగిరి, ఏదునూరి అశోక్, బోరిగం రాములు తెలుగు బోధనా విధానాలు, మౌలిక సామర్థ్యాలు, ధ్వని, అక్షర గుర్తింపు, పఠనం, లేఖనం, మూల్యాంకన, సంసిద్ధత, ప్రగతి నమోదుపై శిక్షణ ఇచ్చారు. ఆంగ్లం ఎమ్మార్పీలు వెన్నం భాస్కర్, సత్యనారాయణ టీచింగ్ లెర్నింగ్ ప్రాసెస్, లిజనింగ్ కాంప్రహెన్షన్, వెకాబులరీ, ఫ్లెమింగ్ క?స్షన్స్ మొదలగు అంశాలు, గణితంలో ఎమ్మార్పీలు వెలమల భాస్కరరావు, మేకల సురేష్ నాయుడు సూరం భాస్కర్ రెడ్డి గణిత భావనలు, సంఖ్యా భావన, కూడికలు తీసివేతలు, గుణకార, భాగహార సాధన పద్ధతులు, డిజిటల్ లిటరసీ, ఏఐ, ఈవీఎస్ లో ఎమ్మార్పీలు జి మోహన్ కృష్ణ, జి కృష్ణ ఈవీఎస్ స్వభావం, లక్ష్యాలు, ఈవిఎస్ తరగతి సామర్థ్యాలు, అభ్యసన ఫలితాలు, బోధన ప్రణాళికలపై వివరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్ఐఎస్ కోఆర్డినేటర్ షేక్ ఖాదర్, సి ఓ వెన్ను బిక్షపతి, సి ఆర్ పి లు చీర మురళి, ఇసంపల్లి ఉదయ్, ధారావత్ రవి, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# గంజా మత్తులో ఏజెన్సీ

**బయ్యారం మండలంలో గుప్పుమంటున్న గాంజా వాసన.**

**బానిసలై...! పెడదారి పడుతున్న యువత**

**కట్టడి చేయలేకపోతున్నాం బాబు అంటూ.**

**లబోదిబోమంటున్న యువత తల్లిదండ్రులు**

**బయ్యారం,తోవ్వ,మే 21.**



పిల్లలను అతిగారాభవం కంటే, క్రమశిక్షణ ముఖ్యం.అవి లోపిస్తే యువత హద్దు మీరి ప్రవర్తిస్తారు.అతి గారాబం యువత తల్లిదండ్రుల ప్రాణాల మీదకు కొన్ని కొన్ని సందర్భాల్లో పరిస్థితులు తీసుకొని వస్తుంటాయి.వివరాల్లోకి వెళితే బయ్యారం మండలంలోని గంధంపల్లి-కొత్తపేట పంచాయతీ పరిధిలో కోటగడ్డ చుట్టుపక్క పరిసర గ్రామాలలో 50 నుండి 100 మంది యువత నిత్యం గాంజా మత్తులో ఉంటున్నారని ఆరోపణలు ఉన్నాయి. ఉదయం లేవగానే మత్తుకు బానిస అయిన యువత గాంజాను సేవిస్తూ ఇంటి వద్ద ఉన్న తల్లిదండ్రులను బెదిరిస్తూ,వారి వద్ద నుండి బలవంతంగానైనా,వారిపై దాడి చేస్తూ,డబ్బులు ఇవ్వకుండా ఉంటే బూతు తిడుతు వారి నుండీ డబ్బులను లాగేసుకుంటున్నారు. కొంతమంది గాంజా వ్యాపారులు యువతను ఆకర్షించి మత్తు పదార్థాలకు అలవాటు చేసి వారి నుండి అధిక మొత్తంలో డబ్బులు వసూలు చేస్తూ ఈ గాంజా వ్యాపారాన్ని మూడు పువ్వులు ఆరు కాయలుగా గంధంపల్లి-కొత్తపేట పరిసర గ్రామాలలో విస్తరిస్తున్నారు.మత్తుకు బానిసలైన యువత దాని నుండి తేరుకోకపోవడంతో తల్లిదండ్రులపై భారం పడుతూన్నట్లు సమాచారం.దీనిని ఎక్కడ బయట పెడితే మా పిల్లల భవిష్యత్తు ఆగమవుతుందో అని కొట్టుమిట్టాడుతూ ఎవరికి చెప్పుకోవాలో అర్థం కాక తల్లిదండ్రులు నానా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.పట్టణ ప్రాంతాల నుండి గంధంపల్లి-కొత్తపేటకు గాంజా సప్లై చేసే కొంత మంది కార్ డైవర్స్ ఈ వ్యవహారం నడిపిస్తున్నట్లు యువత తల్లిదండ్రులు బహిరంగంగానే చర్చించుకోవడం కోసమెరుపు.

**నిఘా వ్యవస్థలపై నీలి నీడలు ..!**

అక్రమ గాంజా వ్యాపారం నిర్వహించే వారిని పసిగట్టి పట్టుకోవలసిన అధికారులే మౌనం వహించడం వల్ల పెద్ద ఎత్తున యువత గాంజా మత్తులో ఉంటున్నట్లు తెలుస్తుంది.గాంజాను ఇతర ప్రాంతాల నుండి రవాణా చేసే వారిని అడపాదడపా పట్టుకున్నట్లు అధికారులు చెబుతున్న అంత పగడ్బందీగా గంజాని అరికట్టలేకపోతున్నట్లు తెలుస్తుంది.నిఘా వ్యవస్థ లోపాల వల్లనే గాంజా అక్రమ వ్యాపారం గంధంపల్లీ- కొత్తపేటలో జోరుగా సాగుతున్నట్లు జనాలు చర్చించుకుంటున్నారు.

**గాంజా మత్తును అరికట్టేందుకు అధికారులు చర్యలు శూన్యం...?**

యువత పెడదారి పట్టకుండా అధికారులు,ప్రభుత్వాలు గంజాయి నివారణకు గ్రామాలలో అవగాహన సదస్సులు,సమావేశాలు నిర్వహించాల్సి ఉండగా, ఎక్కడ కూడా అవి నిర్వహించడం లేదని ఆరోపణలు ఉన్నాయి.అబ్కారి,పోలీస్ అధికారులు కేసులు వస్తే,ఎఫ్ ఐ ఆర్ లు చేయడం, కేసులు కట్టడం అంతవరకే తమ పనులు ముగించుకొని కాలం గడుపుతున్నారని ఆరోపణలు ఉన్నాయి.నిత్యం ప్రజా క్షేత్రంలో ఏమి జరుగుతుందో తెలుసుకునే తీరిక లేకుండా ఉన్నారనే ఆరోపణలు ఉన్నాయి.గాంజా మత్తు నుండి యువత చిత్తుకాకముందే దీనిపై నిఘా వ్యవస్థను అప్రమత్తం చేసుకొని గాంజా ఎక్కడి నుంచి వస్తుంది,ఎవరు సప్లై చేస్తున్నారు,అనే విషయాలపై ముమ్మర దర్యాప్తు చేసి అరికట్టవలసిన అధికారులు మౌన నిద్రలో జోగుతున్నారు.యువత మత్తులో ఉండటంతో గతంతో పోలిస్తే నేడు అధిక నేరాలు యువతతోనే జరుగుతున్నాయి.దీనితో బాధిత కుటుంబాలు అనేక ఇబ్బందులు పడుతూ విల విలాడుతున్నాయి. ఇప్పటికైనా గాంజా మత్తు పదార్థాలను సప్లై చేసే వారిని గుర్తించి కట్టడి చేయాలని,వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకొని,గ్రామాలకు గాంజా రవాణా కాకుండా చూడాలని పలువురు వేడుకుంటున్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య



**యాదాద్రి జిల్లా :రామన్నపేట: తొవ్వ ప్రతినిధి: మే 21**

రామన్నపేట మండల టిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా మండల అధ్యక్షుడు ఆవుల శ్రీధర్ సోదరి వివాహము బుధవారం అమ్మనబోలు గ్రామం సమ్మక్క సారక్క ఫంక్షన్ హాల్ లో జరగగా అట్టి వివాహమునకు మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య గారు హాజరై నూతన దంపతులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోషబోయిన మల్లేశం, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కంభంపాటి శ్రీనివాస్, మాజీ రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు బొక్క మాధవరెడ్డి, జిల్లా నాయకులు కన్నెబోయిన బలరాం, నాయకులు ఆవుల నరేందర్, బొల్లం సతీష్, జెట్టి శివప్రసాద్, చిన్నపాక రమేష్, వల్లమళ్ల సూర్యప్రకాష్, నల్ల సైదులు, మేడి రాజు ,నోముల తరుణ్, కొండగడప చింటూ, సింగన పోయిన దశరథ ,కర్రె శీను, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## రామన్నపేటలో ఘనంగా రాజీవ్ గాంధీ 34 వర్ధంతి



**యాదాద్రి జిల్లా: రామన్నపేట: తోవ్వ ప్రతినిధి :మే 21**

రామన్నపేట మండల కేంద్రంలో మాజీ ప్రధాని భారతరత్న రాజీవ్ గాంధీ 34 వర్ధంతి సందర్భంగా బుధవారం రామన్నపేట పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఆయన విగ్రహానికి పూలమాలేసి నివాళులర్పించినారు. రామన్నపేట ఏరియా హాస్పిటల్ లో రోగులకు పండ్ల పంపిణీ చేసినారు. కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు మొహమ్మద్ జమీరుద్దీన్, కాంగ్రెస్ నాయకులు జింకల ప్రభాకర్, మొహమ్మద్ నాసర్, మాజీ ఎంపిటిసి వనం హర్షిని, చంద్రశేఖర్, మహమ్మద్ రేహాన్, కొత్తపల్లి అబ్రహం, కుమార్ ,మేడి శంకరయ్య, బొడ్డు సాలయ్య, మొహమ్మద్ అకరం, కేశవ్ దాస్ వెంకటేశం, వనం నరసింహ, కోట సుధాకర్ ,పున్న అమరేందర్, గురుకు శివ, బొడ్డు శంకరయ్య, గొలుసుల ప్రసాద్, లెక్కల ప్రవీణ్, అనంత కుమార్, కేశవ దాసు ఉదయ్, గోవర్ధన్, లింగస్వామి ,నజీర్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## బయ్యారం సబ్ పోస్ట్ ఆఫీస్‌లో ఎంఓ మల్లికార్జున్ ఘనంగా సన్మానం



**బయ్యారం,తోవ్వ,మే 21.**

బయ్యారం సబ్ పోస్ట్ ఆఫీస్ నుండి నార్త్ సబ్ విజన్ కు ఎమ్ఓ తపాలా శాఖలు చేస్తున్నటువంటి మల్లికార్జున రావు బదిలీపై వెళ్తున్నటువంటి సందర్భంగా బయ్యారం తపాల శాఖ సిబ్బంది కి ఘనంగా సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.వారు పోస్టల్ డిపార్ట్మెంట్ కు ఎనలేనటువంటి సేవలు అందించారు.అదేవిధంగా ఎప్పటికీ ఇతర సబ్ డివిజన్ లో కూడా అదే విధంగా ఉండాలని సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. అదే విధంగా నూతనంగా సారయ్య జాయిన్ జాయిన్ అయ్యారు. ఈ కార్యక్రమంలో బయ్యారం తపాలా శాఖ సిబ్బంది నందిగామ సత్యనారాయణ,గట్టు కమలాకర్ లక్ష్మారెడ్డి, హరి ప్రసాద్, గంగుల భాస్కర్, సూర్య నాయుడు, ఆశిక్ అంజలి, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## మానుకోట కాంగ్రెస్‌లో" వర్గ పోరు" ఆపేదెవరు

- జిల్లా అధ్యక్షుల ! ఎంపీ, ఎమ్మెల్యే నా?
- పార్టీ, ప్రభుత్వ కార్యక్రమాలు ఏవైనా మండలంలో వర్గాలుగా నిర్వహణ!
- తాజా, మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుల వర్గాలుగా మండల కాంగ్రెస్ నేతలు!!
- స్థానిక ఎన్నికల్లో ఇలానే ఉంటే కష్టాలే....



**తొవ్వ, నెల్లికుదురు, మే 21**

రాష్ట్రంలో 10 సంవత్సరాలు అధికారం కోల్పోయిన కాంగ్రెస్ పార్టీకి ఆశాదీపం గా రాష్ట్ర ప్రజలు గడిచిన శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ కు బ్రహ్మరథం కట్టి అధికారాన్ని అందించారు. దీంతో ఎంతో లబ్ధి చేరుతుందనుకున్నా కాంగ్రెస్ కార్యకర్తలకు నాయకులకు వర్గపోరు తో నిరాశ ఎదురవుతుంది. వివరాల్లోకి వెళితే మండలంలో ఎమ్మెల్యే ఎన్నికలకు ముందు మండల అధ్యక్ష పదవికి ఎంపిక జరిగే విషయంలో కలిసికట్టుగా ఉన్న కాంగ్రెస్ లో ఒక్కసారిగా వర్గ విభేదాలు బగ్గు మన్నాయి ప్రస్తుత బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎదల్ల యాదవ రెడ్డి, మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు నాయిని సత్యపాల్ రెడ్డి వర్గాలుగా కార్యకర్తలు నేతలు విడిపోయారు. విడిపోయిన నేతలు అదే క్రమాన్ని కొనసాగిస్తూ ఎమ్మెల్యే, ఎంపీ ఎన్నికల్లో సైతం అలాగే దూరాన్ని పాటిస్తూనే పార్టీ గెలుపు కోసం కృషి చేశారు. గెలిచిన తర్వాత నైనా ఎమ్మెల్యే మురళి నాయక్, ఎంపీ బలరాం నాయక్, జిల్లా అధ్యక్షులు భరత్ చందర్ రెడ్డిలు వర్గ విభేదాలను రూపుమాపుతారని ఆశపడ్డ కార్యకర్తలకు వారు ఎలాంటి ప్రయత్నాలు చేసిన దాఖలాలు లేకపోవడంతో కార్యకర్తలు విస్మయానికి గురయ్యారు కాగా పార్టీ, ప్రభుత్వ కార్యక్రమాలు ఏవైనా ఎవరికి వారే యమునా తీరే అన్నట్లుగా గతంలో ఎమ్మెల్యేతోపాటు, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి, జన్మదిన వేడుకల నిర్వహణ తీరు తేటతెల్లం చేస్తుంది. పార్టీ కోసం ప్రాణాలర్పించిన దివంగత నేతలైన శ్రీమతి ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ,ల జయంతి వర్ధంతి లతోపాటు ఆగ్రనేతలైన సోనియా, రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలకే కాకుండా. అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలల్లో వర్గ పోరు తప్పడం లేదు. దీంతో గ్రామాల్లోని గ్రామస్థాయి నేతలు కార్యకర్తలు పార్టీపై అసహనం, ఆగ్రహం వ్యక్తం చేస్తూ బాహాబాహికి దిగుతున్న సందర్భాలు లేకపోలేదు. ఏది ఏమైనా నేతలను సమన్వయపరచి మండలంలో వర్గ పోరుకు చెక్ పెట్టాల్సిన బాధ్యత నేతల పైనే ఉందని కార్యకర్తలు అభిప్రాయం వెల్లడిస్తున్నారు. నేతలు చొరవ చూపుతారా? ఇలాగే వర్గ పోరు కొనసాగిస్తారా వేచి చూడాల్సిందే

## ఘనంగా మాజీ ప్రధానిరాజీవ్ గాంధీ వర్ధంతి



**యాదాద్రి జిల్లా: వలిగొండ: తోవ్వ ప్రతినిధి :మే 21**

వలిగొండ పట్టణ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా బుధవారం పట్టణ కేంద్రంలో రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు దివంగత నేత రాజీవ్ గాంధీ దేశ ప్రధానిగా సేవలందించి ఐటీ సాంకేతిక రంగాన్ని దేశంలో తీసుకొచ్చిన ఘనత రాజీవ్ గాంధీఅని కొని ఆడారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పాశం సత్తిరెడ్డి,మాజీ ఎంపీపీ నూతి రమేష్ రాజు, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు కనకల కిష్టయ్య, నాయకులు బత్తిని సహదేవ్ గౌడ్, శివయ్య గౌడ్, కాసుల వెంకన్న గౌడ్, బత్తిని సత్యనారాయణ గౌడ్, రేఖల ప్రభాకర్ గౌడ్, పులిపే మల్లేశం, చిలుకూరి సత్తిరెడ్డి, మైనార్టీ అధ్యక్షుడు సయ్యద్ బాబా, కీర్తి రమేష్, దండ మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

## మణికొండలో హైడ్రా కోరాడ

**తిరుమల హిల్స్ కాలనీ పార్కులో**

**అక్రమ ఇళ్లను కూల్చివేసిన హైడ్రా అధికారులు**



**తొవ్వ ప్రతినిధి రాజేంద్ర నగర్ మే 21**

తిరుమల హిల్స్ కాలనీ పార్కులో వెలిసిన అక్రమ నిర్మణాలను, హైడ్రా అధికారుల ఆదేశాలతో కూల్చివేసిన మణికొండ మున్సిపల్ అధుకారులు .నార్సింగి పోలీసుల భద్రత మధ్య జేసీబీలతో ఆక్రమణలు తొలగించారు.ఈ స్థలం మా కాలనీలో కి వస్తుందని, మాకు హెచ్ ఎం డిఏ అనుమతి ఉందని, మాకు ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా మా నిర్మాణాలను ఎలా కూలుస్తారని బాధితులు అధికారులతో వాగ్వాదం చేశారు. ఈ స్థలం తిరుమల హిల్స్ పార్క్ కు చెందినది కావడం వల్లనే కూల్చివేతలు చేశామని మణికొండ టౌన్ ప్లానింగ్ అధికారి సంతోష్ సింగ్ తెలిపారు

## నూతన తహశీల్దార్ రమేష్ బాబును మర్యాదపూర్వకంగా కలిసిన బిజెపి నాయకులు

**తొవ్వ, నర్సింహులపేట, మే.21**



నర్సింహులపేట మండల నూతన తహశీ ల్దారుగా బాధ్యతలు చేపట్టిన తహశీల్దార్ రమేష్ బాబును బిజెపి మండల అధ్యక్షులు సురబోయిన సతీష్ యాదవ్ బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి సాలువా కప్పి సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల బిజెపి అధ్యక్షులు సూరబోయిన సతీష్ యాదవ్ తో పాటు జిల్లా కౌన్సిల్ సభ్యులు గండి రమేష్, మండల ప్రధాన కార్యదర్శి మేరుగు యాకయ్య, మండల ఉపాధ్యక్షులు నెలకుర్తి సత్యనారాయణ రెడ్డి, బూత్ కమిటీ అధ్యక్షుడు కాలు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## జాబ్ మేళాలో 15 మందికి ఉద్యోగ అవకాశాలు



**తొవ్వ, ప్రతినిధి. మే 23**

మహబూబాబాద్ జిల్లా ఐడిఓ సిలోని జిల్లా ఎంప్లాయిమెంట్ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన జాబ్ మేళాలో 21 మంది హాజరుకాగా 15 మందికి ఉద్యోగ అవకాశాలు లభించినట్లు జిల్లా ఉపాధి కల్పనాధికారి రజిత తెలిపారు పత్రిక ప్రకటన ద్వారా తెలియజేస్తూ శ్రీరాం లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్ డోర్నకల్ బ్రాంచ్‌లో బిజినెస్ డెవలప్మెంట్ ఆఫీసర్స్ డెవలప్మెంట్ ఆఫీసర్స్ సేల్స్ ఆఫీసర్స్‌గా పని చేయడానికి p జాబ్ మేళా నిర్వహించడం జరిగిందని ఈ జాబ్ మేళాలో 21 మంది నిరుద్యోగులు హాజరు కాగా 15 మంది ఎంపికయ్యారు .ఎంపికైన వారిని జిల్లా ఉపాధి అధికారి అభినందిస్తూ ఇలాంటి అవకాశాల్ని ద్వినియోగపరుచుకోవాలని జిల్లా ఉపాధి అధికారి తెలియజేశారు

## ఎన్కౌంటర్‌లో మావోయిస్టు అగ్రనేత ప్రస్తుత చీఫ్ నంబల్ల మృతి

**నక్సలిజం నిర్మూలనలో ఇదో మైలురాయి అమిత్ షా**

**కేంద్ర హోమ్ శాఖ మంత్రి అమిత్ షా**

**తొవ్వ డెస్క్. మే 21**



చత్తీస్ గడ్ లో జరిగిన ఎదురుకాల్పుల్లో మావోయిస్టు అగ్రనేత నంబాల కేశవరావు 70 మృతి చెందారు.ఈ విషయాన్ని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా ఎక్స్‌లో వెల్లడించారు.బుధవారం ఉదయం జరిగిన ఎన్‌కౌంటర్‌లో 27 మంది మావోయిస్టులు మృతి చెందారని వారిలో నంబాల కేశవరావు ఉన్నట్లు పోలీసులు ధ్రువీకరించారు. కేశవరావుపై రూ.1.5కోట్లు రివార్డుఉందని తెలిపారు.'నక్సలిజం నిర్మూలనలో ఇదొక మైలు రాయి విజయం... ఛత్తీస్‌గఢ్‌లోని నారాయణ్‌పూర్‌లో జరిగిన ఆపరేషన్‌లో 27మంది మావోయిస్టులు మృతిచెందారు. వీరిలో మావోయిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి, నక్సల్ ఉద్యమానికి వెన్నెముకగా ఉన్న నంబాల కేశవరావు అలియాస్ బసవరాజు ఉన్నారు. నక్సలిజానికి వ్యతిరేకంగా కొనసాగిస్తున్న మూడు దశాబ్దాల పోరులో ప్రధాన కార్యదర్శి స్థాయి కలిగిన నేత మృతి చెందడం ఇదే తొలిసారి. భద్రతా దళాలకు అభినందనలు. ఆపరేషన్ బ్లాక్ ఫారెస్టు పూర్తయిన తర్వాత ఛత్తీస్‌గఢ్, తెలంగాణ, మహారాష్ట్రలలో 54మంది నక్సలైట్లు అరెస్టు అయ్యారు. 84మంది లొంగిపోయారు. 2026 మార్చి 31 నాటికి నక్సలిజాన్ని నిర్మూలించేందుకు మోదీ సర్కార్ దృఢ సంకల్పంతో ఉంది" అని అమిత్ షా ఎక్స్‌లో పేర్కొన్నారు.ఎవరి నంబళ్లఎన్‌కౌంటర్‌లో మరణించిన నంబాల కేశవరావును బసవరాజు, క్రిష్ణ, వినయ్, గంగన్న, బసవర రాజు, ప్రకాష్, బీఆర్, ఉమేష్, రాజు, విజయ్, కేశవ్, దారపు నరసింహారెడ్డి, నరసింహ అని మారు పేర్లతో కూడా పిలిచేవారు. 2018 నవంబర్‌లో ముప్పాల లక్ష్మణరావు అలియాస్ గణపతి రాజీనామా తర్వాతలి అతను పార్టీకి సుప్రీం కమాండర్ అయ్యారు. శ్రీకాకుళం జిల్లా కోటబొమ్మాళి మండలం జియ్యన్నపేట గ్రామంలో 1955లో కేశవరావు జన్మించారు.లి తండ్రి వాసుదేవరావు ఉపాధ్యాయుడు. కేశవరావుకు సోదరుడు, ముగ్గురు అక్కాచెల్లెళ్లు ఉన్నారు.

**ఆర్‌ఇసిలో ఎమ్ టేక్‌టు నక్సలిజం**

కేశవరావు ప్రాథమిక విద్య స్వగ్రామంలోనే సాగింది. తాతగారి ఊరు అయిన టెక్కలి మండలం తలగాంలో హైస్కూల్ విద్య, టెక్కలి జూనియర్ కళాశాలలో ఇంటర్ చదివిన ఆయన.. డిగ్రీ రెండో సంవత్సరంచదువుతుండగా వరంగల్‌లో బీటెక్ సీటు రావడంతో అక్కడికి వెళ్లి జాయిన్ అయ్యారు. వరంగల్‌లోని రీజినల్ ఇంజినీరింగ్ కళాశాల (ఆర్‌ఈసీ) బీటెక్ చదువుతుండగానే రాడికల్ విద్యార్థి సంఘం వైపు అడుగులు వేశారు.1984లో ఎంటెక్ చదువుతున్నప్పుడు సీపీఐ(ఎంఎల్) పీపుల్స్‌వార్ గ్రూపు సిద్ధాంతాలు, భావజాలం పట్ల ఆకర్షితులయ్యారు.లి ఎంటెక్ చదువుకు మధ్యలోనే స్వస్తి చెప్పి ఉద్యమంలో చేరారు. అప్పటి నుంచి 43 ఏళ్లుగా అజ్ఞాతంలోనే ఉన్నారు. నక్సల్‌బరి ఉద్యమంలో చేరాక స్వగ్రామానికి ఎప్పుడూ రాలేదని గ్రామస్థులు చెబుతున్నారు.

**అలిపిరిలో చంద్రబాబు పై దాడిలో ప్రధాన సూత్రదారి**

**అలిపిరి దాడిలో ప్రధాన సూత్రధారి కేశవరావు..**

మిలటరీ దాడుల వ్యూహకర్తగా నంబాల కేశవరావుకు పేరుంది. మిలిటరీ ఆపరేషన్లలో సిద్ధహస్తులు. మిలటరీ వ్యూహాల రూపకల్పన, అమలు, ఆయుధాల వ్యాపారులతో సత్సంబంధాలు నెరపడం ఆయన ప్రత్యేకతలు. దశాబ్దకాలం పాటు కేంద్ర మిలటరీ కమిషన్ కార్యదర్శిగా పనిచేశారు. గణపతి తర్వాత పార్టీ కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టారు. గణపతితో పోల్చితే పార్టీ సిద్ధాంతాల అమల్లో మరింత కఠినంగా వ్యవహరించేవారు. దూకుడు స్వభావం కలిగిన కేశవరావు.. ప్రతిఘటన ద్వారానే లక్ష్యం సిద్ధిస్తుందని బలంగా నమ్మే స్వభావమని ఓ పోలీసు అధికారి తెలిపారు. అలిపిరిలో చంద్రబాబుపై జరిగిన క్లైమోర్ మైన్స్ దాడిలో ప్రధాన సూత్రధారి నంబల కేశవరావు. ముఖ్యంగా 2010 ఏప్రిల్ లో ఛత్తీస్‌గఢ్‌లోని చింతల్నార్ ఘటనలో వ్యూహం ఆయనదే గస్తీకి వెళ్లి తిరిగివస్తున్న సీఆఆర్పీఎఫ్ జవాన్లు రెండు కొండల మధ్యకు వచ్చాక మావోలు అకస్మాత్తుగా విరుచుకుపడ్డారు. జవాన్లు పారిపోయే అవకాశం కూడా దక్కలేదు. ఈ ఘటనలో 74 మంది జవాన్లు చనిపోయారు. 2013లో సల్వాజుడుం వ్యవస్థాపకుడు మహేంద్రకర్మపై దాడి వ్యూహం కూడా కేశవరావుదే. ఈ ఘటనలో లిమహేంద్రకర్మతోపాటు మరో 27 మంది మరణించారు.

## ఆధునిక నిర్మాణాల తో ప్రజల సౌకర్యం మేరకే పోలీస్ స్టేషన్‌లు

### జిల్లా ఎస్పీ సుధీర్ రామ్ నాథ్ కేకెన్

**తొవ్వ, తోరూర్. మే 21**



ఆధునిక నిర్మాణాల తో ప్రజల సౌకర్యం మేరకే పోలీస్ స్టేషన్ లు అని జిల్లా ఎస్పీ రాంనాథ్ కేకెన్ అన్నారు. బుధవారం మహబూబాబాద్ జిల్లా తొర్రుర్ పోలీస్ స్టేషన్‌ను నూతనంగా పునరుద్ధరించి, అధునాతన సౌకర్యాలతో జిల్లా ఎస్పీ గారు చేతుల మీదుగా ప్రారంభిం చారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, "పోలీస్ స్టేషన్లను ప్రజల అవసరాలకు అనుగుణంగా తీర్చిదిద్దడం మా లక్ష్యం అని. ప్రతి పౌరుడు పోలీస్ స్టేషన్‌కు వచ్చినపుడు సౌకర్యవంతంగా ఫిర్యాదు చేయగలిగే విధంగా చర్యలు తీసుకుంటున్నాం" అని తెలిపారు.పోలీస్ స్టేషన్‌లో ఆధునిక సాంకేతిక పరికరాలు, వేటింగ్ హాల్లు, మహిళల కోసం ప్రత్యేక కౌంటర్లు, సీసీ కెమెరాలు, తాగునీరు, స్వచ్ఛమైన వాతావరణం వంటి సౌకర్యాలను ఏర్పాటు చేశారు. ఈ పునరుద్ధరణతో పోలీసులు మరింత సమర్థవంతంగా సేవలు అందించ గలుగుతారని అధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు.ప్రజలతో సంబంధాలను మెరుగుపర్చేందుకు, పోలీస్ వ్యవస్థపై విశ్వాసాన్ని పెంచేందుకు ఇలాంటి అడుగులు కీలకమవుతాయని జిల్లా పోలీస్ అధికారులు పేర్కొన్నారుఈ సందర్భంగా స్థానిక ప్రజలు కూడా పోలీస్ శాఖకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, ఈ నూతన మార్పులతో తాము మరింత సురక్షితంగా భావిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో తొర్రురు పరిధిలోని పోలీసు ఉన్నత అధికారులు సిబ్బంది పాల్గొన్నరు.

Published and printed by; MUKESH VEERANTI.TEL NO;T/TG/619.2024.Cell no ;9398236146.8328649322.gmail.Thovvanews@gmail.com Head office:THOVVA NEWS.#5-70/5/4. PLOT NO 36.SAI MAHADEV NAGAR.PARVATHAPUR.MEDIPALLI. FIZADHIGUDAMEDCHAL MALKAJGIRI..Pin.5000399398236146

**విలేకరులు కావలెను**
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో తొవ్వ దినపత్రిక లో పనిచేయుటకు ఉత్సాహవంతులైన
జిల్లా బ్యూరో చీఫ్‌లు జిల్లా స్టాఫ్ రిపోర్టర్‌లు
నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు మండల రిపోర్టర్‌లు
సంప్రదించవలసిన ఫోన్ నెంబరు :
8328649322, 9398236146.

తొవ్వ
సామాన్యుని ఆవేదనకు అక్షర రూపమే నా తొవ్వకు స్ఫూర్తి
గురువారం 22 మే 2025 పేజీలు 2

## గోవులను తరలిస్తున్న వ్యక్తిని అరెస్టు చేసిన పోలీసులు

**ఎల్కతుర్తి, మే 21**

బుధవారం నాడు ఎల్కతుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలోని పెంచికల్‌పేట్ చెక్‌పోస్ట్ వద్ద వాహన తనిఖీ చేస్తుండగా రిజిస్ట్రేషన్ నంబర్ TS 02 UC 1783 గల టాటా ఏస్ ట్రాలీని వాహనంలో రెండు ఆవులు, ఒక ఆడ దూడను తరలిస్తున్నట్లు గుర్తించారు. నిందితుడు సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండలం ఆరెపల్లి గ్రామానికి చెందిన యాదవ సామాజిక వర్గానికి చెందిన ఆటో డ్రైవర్ గొల్ల శ్రీకాంత్. కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం సుందరగిరి గ్రామం నుంచి వరంగల్‌కు పశువులను వధించేందుకు తరలిస్తున్నాడు.

# కర్షకుల్లో కలవరం..

- ఒకవైపు ఉక్కపోత..
మరోవైపు ఉరుములు, మెరుపుల వాన
- జడివానతో తడిసిన ధాన్యం
- త్వరగా కొనుగోలు చేయాలని రైతుల ఆందోళనలు



**వరంగల్ మే 21 :**

ఉరుములు, మెరుపులు, పిడుగులతో కురుస్తున్న అకాల వర్షాలు కర్షకులను కలవర పెడుతున్నాయి. రాజన్న సిరిసిల్ల జిల్లాలో మంగళవారం రాత్రి నుంచి బుధవారం సాయంత్రం వరకు వర్షపు జల్లులు జడివానగా మరికొన్ని చోట్ల కురవడంతో ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులు ఇబ్బందులు పడ్డారు. తడిసిన ధాన్యంతో దిగాలు పడుతున్నారు. వాతావరణంలో ఒకవైపు మార్పులు వచ్చి 40గరిష్ట డిగ్రీల కంటే తక్కువగానే ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నా ఉక్కపోత మాత్రం వదలడం లేదు. బుధవారం సరాసరి 20.6 మిల్లీమీటర్ల వర్షం కురిసింది. రుద్రంగిలో 25.3, చందుర్తిలో 35.9. వేములవాడ రూరల్‌లో 9.0, బోయినపల్లిలో 12.9, వేములవాడలో 23.1, సిరిసిల్లలో 16.3, కోనరావుపేటలో 40.6, ఎల్లారెడ్డిపేటలో 15.3, వీర్నపల్లిలో 35.3, ముస్తాబాద్‌లో 4.9, గంభీరావుపేటలో 22.3, ఇల్లంతకుంటలో 12.1 మిల్లీమీటర్ల వర్షం కురిసింది. బుధవారం సాయంత్రం ఒక్కసారిగా కురిసిన వర్షానికి బోయినపల్లి, వీర్నపల్లి, చందుర్తి, కోనరావుపేట, సిరిసిల్ల, గంభీరావుపేట, ఎల్లారెడ్డిపేట, రుద్రంగి మండలాల్లోని పలు కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తడిసి రైతులు ఇబ్బందులు పడ్డారు. తడిసిన ధాన్యంతో పాటు ఉరుములు, మెరుపులతో పిడుగులు పడడంతో పొలాల వద్ద ఉన్న పశువులు చనిపోతున్నాయి. వర్షాల పరిస్థితి అంతు చిక్కకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు.యాసంగి ధాన్యం కొనుగోలు కోసం జిల్లాలో 244 కేంద్రాలను పౌరసరఫరాల శాఖ ప్రారంభించింది. ఇందులో 74 కేంద్రాల్లో కొనుగోళ్లను పూర్తి చేసింది. ఐకేపీ ద్వారా 190 కేంద్రాల్లో కొనుగోళ్లు ప్రారంభించి 62 కేంద్రాల్లో పూర్తి చేశారు.

# 'మూడు నెలల రేషన్'కు గడువు కోరిన రాష్ట్రం



**హైదరాబాద్, మే 21:** వర్షాకాలానికి ముందే మూడు నెలలకు సరిపడా రేషన్ బియ్యం నిల్వలను పెట్టుకోవాలని కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాలపై రాష్ట్ర ప్రభుత్వం స్పందించింది. ఇప్పటికిప్పుడు సమకూర్చలేమని, మరో నెల రోజుల గడువు కావాలని కేంద్రానికి లేఖ రాసింది. అంటే మే నెలాఖరుకు కాకుండా, జూన్ ఆఖరుకు సమకూరుస్తామని లేఖలో పేర్కొంది. జూన్ నుంచి వానాకాలం మొదలవుతుందని, వరదలు, వాగులు, వంకలు పొంగటం వంటి సమస్యలు ఎదురైతే... పేద ప్రజలకు ఆహారధాన్యాలు చేరవేయడం ఇబ్బందిగా మారుతుందని కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలను అప్రమత్తం చేసింది.

జూన్, జూలై, ఆగస్టు నెలల బియ్యం కోటాను జూన్‌లోనే అందించాలని ఉత్తర్వుల్లో పేర్కొంది. దీని ప్రకారం రాష్ట్రం సుమారు 5లక్షల టన్నుల బియ్యం సమకూర్చాల్సి ఉంటుంది. రాష్ట్రంలో సన్నబియ్యం పంపిణీ పథకాన్ని ప్రారంభించిన నేపథ్యంలో ఇప్పటికిప్పుడు మూడు నెలల కోటాను సర్దుబాటు చేయటం కష్టమని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. కేంద్రానికి రాసిన లేఖలో రాష్ట్రంలోని పరిస్థితులను వివరించి, జూన్ ఆఖరు వరకు గడువు ఇవ్వాలని కోరింది. ఈ మేరకు జూన్‌లో ఒక నెల కోటా, జూలైలో రెండు నెలల కోటాను సరఫరా చేసేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోంది.

# చిన్నపాటి వర్షానికి నదిని తలపిస్తున్న తులసి నగర్ కాలనీ

**- అస్తవ్యస్తంగా డ్రైనేజీలు**

**- పట్టించుకోని మునిసిపల్ అధికారులు - చిన్నపాటి వర్షానికి తలపిస్తున్న జగిత్యాల్లోని పలు వార్డులలోని రోడ్లు**



**జగిత్యాల టౌన్,మే 21**

జగిత్యాల పట్టణంలో ఒక చిన్నపాటి వర్షానికి కాలనీలు, మెయిన్ రోడ్లు నదిలా మారిపోతున్నాయి,దీనికి కారణం డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేకపోవడమే అని అర్థం అవుతుంది.చిన్నపాటి వర్షానికే డ్రైనేజీ నీరు రోడ్ల మీదకు నదిలా తలపిస్తుంది ఎక్కడికక్కడ నీరు నిలిచిపోయింది నజలసంద్రాన్ని తలపిస్తోంది. బుధవారం నగరంలోని పలు ప్రాంతాల్లో కురిసిన వర్షానికి ఆయా ప్రాంతాలు అతలాకుతలం అయ్యాయి.రోడ్లన్నీ నదులవలే మారిపోయాయి. రోడ్లపై వరద నీరు భయంకరంగా ప్రవహించింది. ఇంత వర్షం పడటంతో రోడ్లన్నీ జలమయం అయ్యాయి. అయితే దినదినాభివృద్ధి చెందుతున్న జగిత్యాల నగరం. చిన్నపాటి వర్షానికే రోడ్లు అన్ని నదిలా ప్రవహిస్తున్నాయి.చాలా కాలనీల్లో నీరు నిలిచిపోవడంతో రోడ్లు జలమయం అవుతున్నాయి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. వానలు కురిస్తే చాలు ప్రధాన రోడ్లన్నీ జలమయమవుతున్నాయి.కాలనీల్లోకి వరద నీరు వచ్చి చేరుతోంది.గంటల పాటు ఆగకుండా వాన పడితే ఎక్కడికక్కడ వరద నీరు నిలిచి ఇండ్లలోకి చేరుతుండగా, ఇప్పుడు ఇతర సిటీల్లోనూ ఇదే పరిస్థితి కనిపిస్తోంది. విస్తరిస్తున్న పట్టణాలో సరైన ప్లానింగ్ లేకపోవడం, అర్బన్ డెవలప్మెంట్ అథారిటీలు సరిగ్గా పనిచేయకపోవడం, చెరువులు, కుంటలు కబ్జాలకు గురి కావడంతోపాటు అసంపూర్తిగా నాలాల ఏర్పాటు, మొక్కుబడి డ్రైనేజీ వ్యవస్థతో ఈ పరిస్థితి తలెత్తుతోంది. వర్షపు నీరు వెళ్లడానికి వీల్లేకుండా నిర్మాణాలు చేస్తుండడం కూడా కాలనీలను వరద నీరు ముంచెత్తడానికి ఒక కారణంగా ఇంజనీర్లు చెబుతున్నారు.

**డ్రైనేజ్ వాటర్ రోడ్లపైకి రావద్దు అంటే మోర్లను సక్రమంగా నిర్మించాలి**

**తోపారపు రజినీకాంత్**

**జిల్లా ఫిషర్మెన్ కాంగ్రెస్ పార్టీ చైర్మన్. తులసి నగర్ జగిత్యాల**

జగిత్యాల పట్టణంలో డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా లేదు అనటానికి ఇదే నిదర్శనం. పట్టణంలోని 25వ వార్డ్ తులసినగర్ లో ని డ్రైనేజీ నీరు రోడ్ల మీదకు వచ్చి కాలనీవాసులకు ఇబ్బందులకు గురి అవుతున్నారు. బీట్ వెనకాల నుండి వచ్చే డ్రైనేజీ వాటర్ ఎక్కువ ప్రవాహం వల్ల ఆ నీరు కింద ఉన్న వార్డులలో చేరి



చెరువులను తలపిస్తుంది. డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా నిర్మిస్తే ఆ డ్రైనేజీ లోని వాటరు ప్రవాహం తగ్గి వచ్చే నీరు రోడ్ల మీదికి రాకుండా ఉండి దీనివల్ల కాలనీవాసులకు ఎంతో మేలు జరుగుతుంది.పాత కాలం నాటి డ్రైనేజీ వ్యవస్థ ఇప్పటివరకు అలాగే ఉండటం మూలంగా కొత్త వాటిని నిర్మించకపోవడం వల్ల ఆ డ్రైనేజీ వాటర్ రోడ్లమీదకి వచ్చి ప్రజలకు ఇబ్బందులకు గురి అవుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకొని నూతన డ్రైనేజీలు నిర్మించి కాలనీ వాసుల ఇక్కట్లు తొలగించాలని వార్డు ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని వేడుకుంటున్నారు.

# మహనీయుడి ఆశయాలు కొనసాగిస్తాం

**మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రవీందర్ రెడ్డి.**

**రాయపర్తి, మే 21**



స్వర్గీయ మాజీ భారత ప్రధాని రాజీవ్ గాంధీ 33వ వర్ధంతి వేడుకలను రాయపర్తి మండల కేంద్రంలో బుధవారం ఘనంగా నిర్వహించిన రాయపర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాయకులు.పాలకుర్తి నియోజకవర్గ శాసన సభ్యురాలు యశస్విని ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు బుధవారంరాయపర్తి మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో..భారత దేశ ఐటీ రంగానికి ఆద్యులు, భారతరత్న,దివంగత ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ ???? వ వర్ధంతి సందర్భంగా మహనీయుడీ చిత్రపటానికి పూలమాలలు వేసి,ఘనంగా నివాళులర్పించీ ఘనంగా వర్ధంతి వేడుకలు నిర్వహించిన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది.కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు అందరూ స్వర్గీయ రాజీవ్ గాంధీ చిత్రపటానికి నివాళులర్పించి, ఆయన దేశానికి చేసిన సేవలను స్మరించుకున్నారు.ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి మాట్లాడుతూ భారతదేశాన్ని అనేక రంగాల్లో అభివృద్ధి చేసిన ధృవతార ఐటీ రంగానికి పునాదులు వేసిన మార్గదర్శి,నిరుపేదలకు అండగా నిలిచిన ఆపద్బాంధవుడు రాజీవ్ గాంధీ అని మండల అధ్యక్షులు రవీందర్ రెడ్డి అన్నారు,భారతదేశ సాంకేతిక అభివృద్ధి ఆద్యుడు, ఆయన పరిపాలనలో సంస్కరణలు తెచ్చిన నాయకులు,దేశ సౌభ్రాతృత్వం కాపాడటం కోసం తన ప్రాణాన్ని త్యాగం చేశారని చెప్పారు, మహనీయుని ఆశయాలు కొనసాగిస్తామని,తలిపారు. ఈ కార్యక్రమంలోబ్లాక్ అధ్యక్షుడు హమ్య నాయక్,రాయపర్తి పట్టణ అధ్యక్షులు మచ్చ రమేష్, మండల యూత్ అధ్యక్షులు కళ్యాణ్ గౌడ్, మరియు మండల ముఖ్య నాయకులు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో 40 ఏళ్లుగా పార్టీ కోసం పని చేస్తున్నా

**- యావర్ రోడ్డు వెడల్పు కోసం తీర్మానం చేస్తే తొక్కి పెట్టారు**

**- ప్రజా ప్రతినిధి గా నిండు నూరేళ్ళ పోరాటమే నా ధ్యేయం - మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి**

**జగిత్యాల టౌన్,మే 21:** జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్లో మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గాంధీభవన్ లో స్థానిక ఎమ్మెల్యే అంశం చర్చకు రావడం తో చట్ట సభలకు ఎంపికయ్యే అభ్యర్థులు ఏ పార్టీ వారు అనేది స్పీకర్ మాత్రమే చెప్పగలరు అని చెప్పాను.నేను ఏదో సహనం కోల్పోయిన.అసహనంగా మాట్లాడుతున్న అంటున్నారు.నేను ఎక్కడ సహనం కోల్పోయిన. రాజీవ్ గాంధీ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ లో చేరిన 40 ఏళ్లుగా పార్టీ కోసం పని చేస్తున్న చెప్పడానికి గర్వంగా ఉంది.అవును నిజమే అత్యధిక సార్లు బీ ఫారం పొందిన. అత్యధికంగా బీ ఫారం పొందడం కాంగ్రెసు పార్టీ తో నాకు ఉన్న అనుబంధం తెలియజేస్తుంది. పార్లమెంట్ లో ఏ పరిస్థితిలో పోటీ చేయాల్సి వచ్చింది.జగిత్యాల శాసన సభ కు ఉప ఎన్నిక రావడం తో అప్పుడు కాంగ్రెస్ కు 24 సీట్లు మాత్రమే ఉండగా, రాష్ట్రం అంతా జగిత్యాల ఎన్నికల పై దృష్టి సారించింది.1 లక్ష ఓట్లు పోలితే 54 వేల ఓట్లు మెజార్టీ సాధించిన జగిత్యాల ప్రజలకు నా పై ఉన్న అభిమానం అది నేను గెలిసిన ఏ ఎన్నికల్లో అయినా జగిత్యాలలో మెజార్టీ వచ్చింది.1985 లో రాజకీయాలకు అతీతంగా ఓట్లు వేసి గెలిపించారు.ప్రజల సమస్యల కోసం పాటుపడుతున్నానని ప్రజలు ఓట్లు వేసి గెలిపించారు.తెలంగాణ ఉద్యమం ఉధృతంగా సాగుతున్న సమయంలో కేసీఆర్ పై పోటీ చేసిన.ఎం పీ ఎన్నికల్లో మత పరంగా ఓటర్లను ప్రభావితం చేశారో అందరికీ తెలుసు ఎమ్మెల్సి గా విద్యావంతుల ఏకైక ప్రతినిధిగా ఎన్నికయ్యను, స్థానిక కాంగ్రెస్ నాయకులు అకుంఠిత దీక్షతతో పార్టీ కోసం పని చేస్తున్నారు.నేను వ్యక్తిగత ప్రయోజనాలతో ఎన్నడూ అధికార పార్టీ తో అంటకాగేందుకు ప్రయత్నం చేయలేదు.ప్రజల ప్రయోజనమే నా ప్రయోజనంగా భావించాను. ఎన్నడు వేరువలే.కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల కష్టంతో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది.అభివృద్ధి అంటే డబుల్ బెడ్రూమ్ మినహా ఏది కనపడదా.ఉమ్మడి రాష్ట్రంలో 4000 ఇళ్ల నిర్మాణాలు హైదరాబాద్ మినహా ఎక్కడ చేపట్టలేదు.నిరుపేదల సొంత ఇంటి కల నెరవేర్చాలని నూకపెల్లి లో భూసేకరణ చేసి 4000 ఇళ్లు మంజూరు చేసిన.పురోగతి లో ఉన్న ఇల్లు పూర్తి చేస్తే పూర్తి అయ్యేవి.ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేస్తే కాంగ్రెస్ పార్టీ కి ఎక్కడ పేరు వస్తాధో అని డబుల్ బెడ్రూమ్ తెర పైకి తీసుకు వచ్చారు.ఇందిరమ్మ ఇళ్లు కొన్ని కూల్చివేసి. డబుల్ బెడ్రూమ్ నిర్మాణం చేపట్టారు.కవిత జగిత్యాల లో మా ఎమ్మెల్యే సంజయన్న అని అన్నది నిజమా అబద్దమా.డబుల్ బెడ్రూమ్ ఇళ్ల నిర్మాణాలను తెర పైకి తీసుకు వచ్చింది జీవన్ రెడ్డి.అభివృద్ధి రెండు రకాలు సాధారణంగా చేసే అభివృద్ధి.జగిత్యాలలో మెడికల్ కళాశాల ఏర్పాటు సాధారణం.జిల్లాకో మిషన్ కాకతీయ అనేది ఒక పాలసీ.కూకట్పల్లి తర్వాత బయట ఏర్పాటు చేసిన కలశాల జే ఎన్ టి యూ, అగ్రికల్చర్ కలశాల స్థలాన్ని సేకరించానని నేను అన్నారు. వీ ఆర్ కే నుండి బీటీ రోడ్డు వేసిన యావర్ రోడ్డు పై ట్రాఫిక్ తగ్గించేందుకు బై పాస్ రోడ్డు వేసిన.యావర్ రోడ్డు వెడల్పు కోసం తీర్మానం చేస్తే తొక్కి పెట్టారు.టీ డీ అర్ తెరపైకి తీసుకు వచ్చారు.అందరినీ ఒప్పించి, మెప్పించి యావర రోడ్డు వెడల్పు చేసిన.ఉన్నది మాట్లాడితే ఉలిక్కి పడుతావా.నా రాజకీయ జీవితం నల్లేరు నడక కాదు.మీ అంత అదృష్ట వంతుడిని కాదు.పోరాట స్ఫూర్తితో ప్రజా జీవితంలో కొనసాగుతున్న.కాంగ్రెస్ మాదే ఉన్న పార్టీలు అన్ని నీవే జనతా పార్టీ,ఎక్కడ ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీ నీది.కవిత సంజయ్



ను గెలిపించేందుకు కాలుకు బలుపా కట్టుకుని గెలిపించింది.అంతర్గాం లో ఎంత మెజార్టీ తీసుకు వచ్చినవి చెప్పాలి.ప్రజలు ఎవరికి బాధ్యత అప్పగిస్తే అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు చేత కదా.వ్యక్తి గత ప్రయోజనాలే అభివృద్ధి అంటే దానికి ఎవరు జవాబు చెప్పలేరు.కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి ఉన్న పార్టీ ఇందిరా, రాజీవ్ గాంధీ స్ఫూర్తి తో పార్టీ పటిష్టత కోసం కృషి చేస్తున్నాం.రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి చట్టంలో మానసికంగా గురి చేస్తే రాజీనామా చేస్తే చట్టంలో లోపాన్ని ఆసరా చేసుకొని బలహీన వర్గాలకు చెందాల్సిన అధికారం ఉన్నత వర్గాలకు కట్టబెట్టింది ఎవరు.జగిత్యాల మున్సిపల్ ఛైర్పర్సన్ పదవి, మండల పరిషత్ పదవి హక్కులను కాలరాసి మాట్లాడితే ఎలా.రాజకీయంగా అత్యధికంగా బీ ఫారం తీసుకోవడం ఎంత అనుబంధం ఉంటే వస్తుంది.14 సార్లు పోటీ చేసిన అత్యధికంగా గెలిసింది నేను ఓడింది నేను నర్సింగ్ పూర్ లో గత ప్రభుత్వంలో 100 ఎకరాలు అన్యాక్రతం అయితే ఉలుకు లేదు పలుకు లేదు.నేను ప్రభుత్వ భూమిని కాపాడిన.ప్రజా జీవితం ఒక పోరాటం గా భావిస్తా.ఉమ్మడి రాష్ట్రంలో ఎక్కడ మొత్తం స్థానిక ఎన్నికలు గెలవలేదు.మన దగ్గర రత్నాకర్ రావు దగ్గర మొత్తం మనం గెలిసినం ఉమ్మడి రాష్ట్రంలో ప్రతి రోజు త్రాగు నీరు సరఫరా చేసినం.ప్రభుత్వ కార్యాలయాల వద్ద రోడ్డు వెడల్పు చేసినావు.వ్యక్తిగత ప్రయోజనాలకోసం కాళ్లల్ల కట్టే పెట్టీ,అభివృద్ధి కోసం అంటే ఎలా అని నిలదీశారు.